RNI NO.APTEL/2012/53127 TELANGANA VANI TELUGU DAILY
తెలంగాణ వాణి
తెలుగు దినపత్రిక
The Voice of Telangana
శనివారం । 29 । ఆగస్టు । 2026

సీఎం రేవంత్ రెడ్డికి రాఖీ కట్టిన కొల్లి ఫౌండేషన్ చైర్మన్ కల్పనా చౌదరి

హైదరాబాద్, సూర్యోదయ వార్త :
మహిళా సాధికారతకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని కొల్లి ఫౌండేషన్ చైర్మన్ కల్పనా చౌదరి అన్నారు.
రాఖీ పండుగను పురస్కరించుకుని తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డిను కొల్లి ఫౌండేషన్ చైర్మన్ కల్పనా చౌదరి మర్యాదపూర్వకంగా కలిసి రాఖీ కట్టి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డికి రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. సోదర సోదరీమణుల మధ్య ప్రేమ, ఆప్యాయత, అనుబంధానికి రక్షాబంధన్ ప్రతీకగా నిలుస్తుందని కల్పనా చౌదరి పేర్కొన్నారు. సీఎం రేవంత్ రెడ్డిని కలసి రాఖీ కట్టిన అనంతరం ఆమె మాట్లాడుతు
మహిళలు అన్ని రంగాల్లో ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలు అభినందనీయమని, మహిళల ఆర్థిక స్వావలంబన, భద్రత, ఉపాధి అవకాశాల కల్పనకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు వారికి మరింత బలాన్నిస్తున్నాయని అన్నారు.

జిల్లా క్రీడాకారులు జాతీయ స్థాయి పోటీల్లో రాణించాలి

50 ఎకరాల్లో క్రీడా ప్రాంగణం ఏర్పాటు

ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు

కొత్తగూడెం, సూర్యోదయ వార్త :
నియోజకవర్గంలో క్రీడల అభివృద్ధికి అత్యధిక ప్రాధాన్యత కల్పించి, క్రీడాకారులకు అవసరమైన మెరుగైన మౌలిక వసతులను కల్పించేందుకు కృషి చేస్తామని కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు స్పష్టం చేశారు. కొత్తగూడెంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శుక్రవారం నియోజకవర్గంలోని వివిధ క్రీడా సంఘాల ప్రతినిధులు, సీనియర్ క్రీడాకారులు, కోచ్‌లతో సమగ్ర స్పోర్ట్స్ రివ్యూ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. బృందావనం ప్రాంతం సమీపంలో సుమారు 50 ఎకరాల విస్తీర్ణంలో అన్ని హంగులతో కూడిన సమగ్ర క్రీడా ప్రాంగణాన్ని ఏర్పాటు చేసేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటామన్నారు. అథ్లెటిక్స్, ఫుట్‌బాల్, క్రికెట్, వాలీబాల్, కబడ్డీ వంటి క్రీడలకు అవసరమైన మైదానాలు, కోచ్‌ల సహకారం, మెరుగైన శిక్షణా సౌకర్యాలను అందుబాటులోకి తెస్తామన్నారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లోని ప్రతిభావంతులైన క్రీడాకారులను గుర్తించి వారికి తగిన ప్రోత్సాహం అందిస్తే జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో కొత్తగూడెం పేరును నిలబెడతారని పేర్కొన్నారు. మైదానాల కొరత తీర్చి, క్రీడాకారులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి నిరంతరం అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ సమావేశంలో జిల్లా యువజన క్రీడల అధికారి పరంధామారెడ్డి, వాసిరెడ్డి మురళీ, మహీధర్, పుట్టా శంకరయ్య, డాక్టర్ యుగేందర్ రెడ్డి, వాసిరెడ్డి నరేష్, ప్రేమ్, బావుసింగ్, వై.వి. వెంకటేశ్వరరావు, బాబ్జి, ఖాసీం, మాటపర్తి రమేష్, హనుమంతరావు, చలపతి, ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

ఏఐవైఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శిగా మొహమ్మద్ నదీమ్

కొత్తగూడెం, సూర్యోదయ వార్త :

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఏఐవైఎఫ్ నిర్మాణ మహాసభ బుధవారం కొత్తగూడెంలోని శేషగిరి భవన్‌లో నిర్వహించారు. ఈ మహాసభలో జిల్లా సహాయ కార్యదర్శిగా మొహమ్మద్ నదీమ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన మొహమ్మద్ నదీమ్‌కు ఏఐవైఎఫ్ నాయకులు, కార్యకర్తలు విప్లవ అభినందనలు తెలిపారు. యువత, నిరుద్యోగుల సమస్యల పరిష్కారం కోసం పోరాటాలను మరింత ఉధృతం చేయాలని నదీమ్ పిలుపునిచ్చారు.